నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

యాదాద్రి భువనగిరి

ఆదివారం 12 నవంబర్ 2023 | SUNDAY, NOVEMBER 12, 2023 | YADADRI BHUVANAGIRI | పేజీలు PAGES : 8




బొమ్మలరామారం మండలం మైలారంలో ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ ఆలేరు అభ్యర్థి గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డిని ఆశీర్వదిస్తున్న వృద్ధుడు



# అభివృద్ధిని చూసి ఆదరించండి

**కాళేశ్వరం జలాలతో బీడు భూములు సస్యశ్యామలం**

**రేషన్ కార్డు దారులందరికీ ఉచిత బీమా గొప్ప నిర్ణయం**

**కాంగ్రెస్ పార్టీని నమ్మితే మళ్లీ పాత కష్టాలే..**

**బొమ్మలరామారం మండలంలో బీఆర్ఎస్ ఆలేరు అభ్యర్థి సునీతామహేందర్‌రెడ్డి ప్రచారం**

2లో..

తొమ్మిదేండ్లలో జరిగిన అభివృద్ధిని చూసి ప్రజలు బీఆర్ఎస్‌ను ఆదరించాలని, పనిచేసే ప్రభుత్వానికి అండగా నిలువాలని బీఆర్ఎస్ ఆలేరు అభ్యర్థి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. బొమ్మలరామారం మండలంలోని పలు గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆమె మాట్లాడారు. అన్ని వర్గాల సంక్షేమానికి బీఆర్ఎస్ సర్కారు కృషి చేస్తున్నదని, కాంగ్రెస్‌కు ఓటేస్తే మోసపోతామని తెలిపారు.

*– బొమ్మలరామారం, నవంబర్11*



భూదాన్ పోచంపల్లి మండలం జిబ్లక్‌పల్లిలో బీఆర్ఎస్ భువనగిరి అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డి ప్రచారానికి పెద్ద ఎత్తున హాజరైన జనం, విజయ సంకేతం చూపుతున్న ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి

# కాంగ్రెస్‌కు ఓటేస్తే రాబందుల రాజ్యం

ఆ పార్టీ గ్యారెంటీలు ఒట్టి భూటకం

బీఆర్ఎస్ పాలనలోనే అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు

మరింత అభివృద్ధికి మరోసారి అవకాశం ఇవ్వండి

ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ భువనగిరి అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డి

అడుగడుగునా నీరాజనం పలికిన భూదాన్‌పోచంపల్లి మండల ప్రజలు

3లో..

**కాంగ్రెస్‌కు ఓటేస్తే మళ్లీ రాంబందుల రాజ్యం వస్తుందని, తెలంగాణ ప్రజల బతుకులు ఆగమైతాయని బీఆర్ఎస్ భువనగిరి అభ్యర్థి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. భూదాన్ పోచంపల్లి మండలంలోని పలు గ్రామాల్లో శనివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పైళ్ల మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీ పథకాలు భూటకమని, జనాన్ని మోసం చేయడానికి పన్నిన ఎత్తుగడ అని అన్నారు. మరింత అభివృద్ధి జరుగాలంటే మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని, కారు గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.**

*– భూదాన్ పోచంపల్లి నవంబర్ 11*



రామన్నపేట మండలం ఎన్నారంలో వృద్ధులను ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నకిరేకల్ అభ్యర్థి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

# తెలంగాణకు సీఎం కేసీఆరే బలం

- ఎవరు వచ్చినా ఆగం చేస్తరు
- కుర్చీల కోసం కొట్లాడుకునే దొంగల చేతిలో రాష్ట్రాన్ని పెట్టొద్దు
- దుష్టశక్తులకు ఓటుతో బుద్ధి చెప్పాలి
- ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ నకిరేకల్ అభ్యర్థి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

7లో..

## కరువు నేలపై జలసిరులు

**రాజాపేట మండలంలో 3 చెక్‌డ్యామ్‌ల నిర్మాణంతో పెరిగిన భూగర్భ జలాలు**

**800 ఎకరాలు సాగులోకి..**

**సంతోషం వ్యక్తం చేస్తున్న అన్నదాతలు**

5లో..

# బీఆర్ఎస్‌లోకి పాల్వాయి స్రవంతి

## నేడు మంత్రి కేటీఆర్ సమక్షంలో చేరిక



**సోనియాగాంధీకి రాజీనామా లేఖ**

**బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించిన మంత్రి జగదీశ్‌రెడ్డి**

**మునుగోడు ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా స్రవంతి**

**మునుగోడులో కాంగ్రెస్‌కు భారీ షాక్**

**కాంగ్రెస్ పార్టీ కార్పొరేట్ సంస్థలా మారింది : పాల్వాయి స్రవంతి**

4లో..

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మునుగోడు ఉప ఎన్నికల్లో ఆ పార్టీ అభ్యర్థి పాల్వాయి స్రవంతి కాంగ్రెస్‌కు గుడ్‌బై చెప్పారు. పార్టీ పెద్దల తీరు నచ్చక, డబ్బుంటేనే టికెట్లు అన్న ధోరణితో విసిగి, కార్పొరేట్ సంస్థలా మారిన పార్టీలో ఇమడలేక పోతున్నానంటూ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను ఆ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ, రాహుల్‌గాంధీకి పంపారు. రాజీనామా విషయం తెలిసిన మంత్రి జగదీశ్‌రెడ్డి పాల్వాయి స్రవంతి ఇంటికెళ్లి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. సానుకూలంగా స్పందించిన స్రవంతి ఆదివారం ఉదయం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో ఆ పార్టీలో చేరనున్నట్లు వెల్లడించారు. స్రవంతి నిర్ణయంతో మునుగోడు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలినట్లైంది.

*– నల్లగొండ ప్రతినిధి, నవంబర్ 11 (నమస్తే తెలంగాణ)*